నిజామాబాద్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

వాయిస్ టుడే నిజామాబాద్ డిసెంబర్ 19 బోధన్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల శాసనసభ్యులు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ రూరల్ డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి లు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిశారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేలను జిల్లా పాలనాధికారి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు కలెక్టర్ తో భేటీ సందర్భంగా తమతమ నియోజకవర్గాలలో నెలకొని ఉన్న ఆయా అంశాలపై ఎమ్మెల్యేలు చర్చించారు.

బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుషులకు కుటుంబ నియంత్రణ అవగాహన సదస్సు

డిప్యూటీ డిహెచ్ఎం సుదర్శనం

వాయిస్ టుడే బోధన్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మంగళవారం పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించారు ప్రభుత్వ వైద్య అధికారులు ఉద్యోగుల శ్రమ ఫలించింది అనేక సంవత్సరాలుగా పురుషులు కూడా కుటుంబనియంత్రణ చేయించుకోవచ్చని అవగాహనా కల్పిస్తున్న ప్రజల్లో చైతన్యం లేక పోవడంతో కుటుంబ నియంత్రణ కు పురుషులు దూరంగా ఉన్నారు మంగళవారం బోధన్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఆరుగురు పురుషులకు కుట్లు లేకుండా చేసే కుటుంబనియంత్రణ చేశారు కుటుంబనియంత్రణ ఆపరేషన్ జరిగిన రెండు గంటలకే వారు ఇంటికి వెళ్లవచ్చని డీఎంహెచ్వో డాక్టర్ సుదర్శనం తెలిపారు పురుషులు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్వో విద్యా వైద్య సిబ్బంది నిర్మల యాదమ్మ రవి తదితరులు ఉన్నారు

బోధనలో విద్యుత్ సమస్యలతో రైతులకు వినియోగదారులకు వేదిక

చైర్మన్ రామకృష్ణ ఎఫ్ ఎ సి నెంబర్

వాయిస్ టుడే బోధన్ పట్టణంలో రాకాసిపేట్ భీముని గుట్ట మంగళవారం తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సబ్ డివిజన్ ఎడపల్లి బోధన్ రెంజల్ విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదు పరిష్కారం వేదిక సి జి ఆర్ ఎఫ్ టు వినియోగదారులు రైతులతో మాట్లాడుతూ ఈ వేదిక ద్వారా ఓల్ట్ ఎక్కువ తక్కువ గాని బిల్లులు వెరిఫికేషన్ గానీ ట్రాన్స్ఫారం ఇబ్బందులు గాని రామకృష్ణ చైర్మన్ ఎఫ్ఏసి నెంబర్ టెక్నికల్ రైతులతో మాట్లాడుతూ జమ్లం రైతుతో ప్రభాకర్ రెండు పోల్స్ ఇవ్వడం జరుగుతుంది అలాగే వీరన్న గుట్ట ట్రాన్స్ఫర్ పోల్స్ రైతులకు సమస్యలతో పరిష్కరించారు బోధన్ డిఈ ముక్తార్ చైర్మన్ రామకృష్ణ సన్మానించే శాలు తో పూల బొకే అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ చైర్మన్ రామకృష్ణ ఎఫ్ ఏ సి నెంబర్ టెక్నికల్ కిషన్ నెంబర్ ఫైనాన్స్ రాజా గౌడ్ శాఖ మెంబర్ బోధన్ డి ఈ ముక్తార్ లక్ష్మణ్ నాయక్ ఏ డి ఈ ఏ ఈ ప్రసాద్ రెడ్డి ఏఈ రవిచంద్రన్ లైన్మెన్లు ఆపరేటర్లు ఇతర విద్యుత్ శాఖ మెంబర్స్ పాల్గొన్నారు.

బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సారంగాపూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నిజామాబాద్ సారంగాపూర్: మంగళవారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించుకొని మొక్కులు తీర్చుకుంటూ గుడి ప్రదర్శన చేసుకుని పూజారి సింధూర తిలకం నుదుటన పెట్టి శాలువా తో కండువల్ కప్పి ప్రత్యేక పూజలుతో నిర్వహించారు వారి వెంట మానాల మోహన్ రెడ్డి నరాల రత్నాకర్ తాహెర్బీన్ బిల్లా రామ్మోహన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ఎస్సీ జిల్లా అధ్యక్షులు ఈ లింగం రాధాకృష్ణ గౌడ్ విజయ్ గౌడ్ బొబ్బిలి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలీసు శాఖ ఏసీపి డిఎస్పి సిఐ ఎస్సై పోలీస్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో వేదవిద్యకు కులంతో పనిలేదు

వేదం అందరికి అందించడమే మా లక్ష్యం

కామారెడ్డి జిల్లా స్టాపర్ (వాయిస్ టుడే): వేద పాఠశాలలో సామూహిక ఉపనయన కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమం శ్రీ రామకృష్ణ వైదిక ధర్మ పీఠం వేద పాఠశాల ఆధ్వర్యంలో జరిగింది. వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపనయన సంస్కారం జరిగింది. ఉపనయనం అనగా గాయత్రి మంత్రం ఉపదేశంతో గాయత్రివేయడం ఇట్టి కార్యక్రమంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో వేద పాఠశాల చైర్మన్ కృష్ణమాచార్యులు వైస్ చైర్మన్ నాగరాజాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆలయ కమిటీ అధ్యక్షులు సంగయ్యఆచార్య మరియు వేద పండితులు దొడ్డోజు రాజు ఆచార్యులు మరియు పురోహిత సంఘము ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రమ చార్యులు మరియు విశిష్ట అతిథులు శ్రీకృష్ణానంద స్వాములవారు మరియు పుర ప్రముఖులు విద్యార్థిల తల్లిదండ్రులు వారి బంధువులు వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి వేదంపండితులు వేద మంత్రాలతో చిన్నారి విద్యార్థులను ఆశీర్వదించారు పాఠశాల చైర్మెన్ మాట్లాడుతూ మావేద పాఠశాల శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దివ్య ఆశిశులతో కొనసాగుతున్నదని కులంతో ఎవ్వరు పుట్టరు పుట్టాకే మనం పెట్టుకొనేది కులం మతం ప్రాంతం అని అన్నారు. నాడు బ్రాహ్మంగారు అదేచెప్పారు. కులం కాదు గుణమే కారణం అనేది మా సంకల్పం కులంతో పని లేదని కేవలం తల్లి దండ్రులు నిరుపేదలకు ఉన్నవారు తల్లిదండ్రులు లేనివారు మరి ఎలాంటి చదువు లేనివారైనా సరే మేము ఒక్క నెలలోపు వారికి ఇచ్చే అభ్యాసం మీరే చూసి ఆశ్చర్యలవుతారనీ అన్నారు. వారికి అక్షరం ముక్క రాకుండా ఈరోజు వేదపాటాలను చదివిపిస్తున్నామని, ప్రత్యక్షంగా చూపిస్తున్నాము కూడా ఎందుకంటే నిజానికి వేదం అనేది ఏ ఒక్కరి సొత్తు కాదు కనుక హిందువుగా ప్రతి ఒక్కరూ వేదం చదువుకునే హక్కులు ఉంటాయనీ పాఠశాల నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులకు పిల్లలను వారి వద్ద ఎలాంటి రుసుము లేకుండా అప్ప చెప్పడం వరకే వారి బాధ్యత అన్నారు. రామకృష్ణ వైదిక ధర్మ పీఠం వేద సంస్కృత పాఠశాల నుండి కొన్ని పెళ్లిళ్లు కూడా చేశామనీ తెలిపారు. చాలా పూజలు కూడా ఫ్రీగా చేస్తున్నామనీ, మరి మరి నక్షత్ర జాతకులు ఎవరైనా సరే వారికి నక్షత్ర దోషం కూడా ఉన్న ఏ విధంగా చేసుకోవాలి ఏవిధంగా చేయాలని సూచిస్తూ చూపిస్తూ వారికి కూడా కొందరికి లేని వారు ఉంటే అయ్యో మరి పది వెయ్యిలు ఎలా ఖర్చు పెట్టాలెము అనుకునేవారు బాధపడకుండా మాకు సంప్రదించినట్టయితే వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వచ్చినటువంటి వాళ్లకి అందరికీ కూడా ఫ్రీగానే శాస్త్రోక్త విధానంతో చేస్తున్నాం అన్నారు. ఆలయ అధ్యక్షులు సంగయ్య ఆచార్య మాట్లాడుతూ మాగుడిలో వేద పాఠశాల ఉన్నందుకు చాలా సొంతోషంగా ఉన్నాదరు. పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపారు.

అక్రమ మైనింగ్ నడుపుతున్న మాచారెడ్డి ఎంపీపీపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి

కామారెడ్డి జిల్లా స్టాపర్ (వాయిస్ టుడే) మంగళవారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను కలిసి సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు చంద్ర శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నర్సింలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలోజిల్లాలోని మాచారెడ్డి మండలం మంథని దేవనపల్లి లో జరుగుతున్న అక్రమ మైనింగ్ నడుపుతున్న మాచారెడ్డి ఎంపీపీ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వినతి పత్రం ఇవ్వడం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆ మైనింగ్ వల్ల రైతులు గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బోర్ పంపులో బోరు బావులు ఆ పేలుళ్ల శబ్దాలకు పగులుతుంది అన్నారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్లు చేయడం తోటి పంట పొలాల్లో పని చేసుకునే మహిళలు రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ రాయి ముక్కలు తగిలి చనిపోయే ప్రమాదం ఉందన్నారు ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాల ప్రజల పశువులైనటువంటి మేకలు గాని బర్లు గాని ఆవులు దాంట్లో పడి చనిపోయే ప్రమాదం ఉందన్నారు ఇదంతా జిల్లా ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతోటి మాచారెడ్డి ఎంపీపీ లోపాయికర ఒప్పందం కుదుర్చుకొని నడిపిస్తున్నాడు ప్రధానంగా కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై ఆందోళన చేసినప్పుడు చట్టాల కోసం మాట్లాడుతూ గుర్తు చేస్తారని ఇష్టానుసారంగా బ్లాస్టింగ్లు చేస్తున్న తమకేమీ పట్టనట్టు వ్యవహ రించడం సిగ్గుచేటు అన్నారు రెవెన్యూ అధికారులు చరోషికం భూమితో పాటు అసైన్డ్ భూములను తప్పుడుగా రిజిస్ట్రేషన్ చేయించి ఇదంతా నడిపిస్తున్నారని ఆరోపించారు ఇది నడిపిస్తున్నారని ఆరోపించారు ఈ విషయానికి సంబంధించి రెవెన్యూ మినిస్టర్ తో పాటు ముఖ్యమంత్రి నాలుగు పేజీల లేక రాయనున్నట్లు వారు వివరించారు.ద

బోధన్ ఎమ్మెల్యే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ప్రజా ప్రతినిధులు నాయకులు ఆఫీసర్లు పోలీస్ శాఖ కలిశారు

వాయిస్ టుడే బోధన్: పట్టణంలో రాకాసిపేట్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి మంగళవారం సారంగపూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని బోధన్ ఏసిపి కిరణ్ కుమార్ బోధన్ ఎమ్మెల్యేకు బొకేతో సన్మానించి సెల్యూట్ చేస్తూ సిఐ వీరయ్య ఎడపల్లి ఎస్సై విక్రం మ్ రంజల్ ఎస్సై బోధన్ ఆర్డీవో రాజా గౌడ్ తాసిల్దార్ గంగాధర్ వివిధ శాఖల వారు నవపేట్ మండల్ రెంజల్ మండల్ ఆఫీసర్స్ ఎమ్మెల్యేను బొకేతో సన్మానించి కలిశారు కాంగ్రెస్ నాయకులతో కార్యకర్తలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సన్మానాలు ఈ కార్యక్రమంలో మానాల మోహన్ రెడ్డి నరాల రత్నాకర్ తహర్బిన్ శరత్ రెడ్డి బోధన్ పట్టణ అధ్యక్షు పాషా మొహిద్దిన్ ఎల్లన్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈ లింగం ఎడపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రాధా కిషన్ గౌడ్ విజయ్ గౌడ్ బొబ్బిలి శ్రీనివాస్ బోధన్ ఎడపల్లి మండల్ నవీపేట్ మండల రెంజల్ మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువకులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కలవడం జరిగింది.

పుట్టినరోజు సందర్భంగా బిక్షకులకు సహాయం

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ యూత్ కన్వీనర్ జె జె శామ్యూల్ సన్

మునగాల డిసెంబర్ 19(వాయిస్ టుడే) మండల కేంద్రంలోని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ యూత్ కన్వీనర్ జె జె శామ్యూల్ సన్, తన భార్య ఉషలు కలిసి కోదాడ పట్టణంలోని వీధులలో తిరుగుతూ భిక్షాటన చేస్తున్న వారికి పేదలకు శామ్యూల్ పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు, మంచినీళ్ల బాటిల్స్ బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ, సహాయం చేయడంలో ఉండే ఆనందం యొక్క అనుభూతి చాలా గొప్పది అన్నారు. భవిష్యత్తులో పేదలైన వారికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని వారు తెలిపారు. శామ్యూల్ ఉషలతో పాటు ఉదయ్, మనోహర్ లు కూడా ఉన్నారు.

మిలిటెంట్ కార్యకర్త పోటు శ్రీనివాసరావు

:-సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

మునగాల డిసెంబర్ 19 (వాయిస్ టుడే) కమ్యూనిస్టు ఉద్యమంలో అంచలంచెలుగా ఎదిగి మిలిటెంట్ కార్యకర్తగా ప్రజల మన్ననలను పొందిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ పోటు శ్రీనివాసరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం కొక్కిరేణి గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందిన పోటు శ్రీనివాసరావు భౌతిక గాయానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి అనంతరం అంతిమయాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలపై పనిచేయడంతో పాటు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందు తీసుకోవడంలో ఆయన పాత్ర గొప్పది అన్నారు ఆయన కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యానికి గురైనప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల ఎర్రజెండా పట్ల అసంచలమైన విశ్వాసం కలిగిన కామ్రేడ్ అని ఆయన కొనియాడారు పోటు శ్రీనివాసరావు మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని వారన్నారు వారి ఆశయా సాధన కోసం మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు నెమ్మది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి మిట్టగడుపుల ముత్యాలు వేల్పుల వెంకన్న సిపిఎం మండల కార్యదర్శి చంద చంద్రయ్య రైతు సంఘం నాయకులు ఎస్కే సైదా సిపిఎం ను డెమోక్రసీ జిల్లా నాయకులు పోటు లక్ష్మయ్య పోటు దుర్గారావు పోటు వెంకటరామయ్య సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు నిడిగొండ శంబయ్య మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న అంబటి బిక్షం యానాల సోమయ్య ములకలపల్లి సైదులు రేఖ లింగయ్య మామిడి గు రుమూర్తి ములకలపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో బాలికల గురుకుల పాఠశాలలో జన విజ్ఞాన సదస్సు

వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి అవగాహన సదస్సులు రాష్ట్ర రామారావు మాట్లాడుతూ గురుకుల రెసిడెన్షియల్ బాలిక కళాశాలలో మంగళవారం జన విజ్ఞాన వేదిక కార్యక్రమంలో అవగాహన సదస్సులు బాలికలకు ఏడో తరగతి నుంచి పదో తరగతి ఇంటర్ వరకు చదివి బాలికలకు రాజ్యాంగం పట్ల రాష్ట్రంలో జరుగుతున్న గొడవల వల్ల రాజకీయపరంగా గాని ఇతర పార్టీల నుంచి కులాల వ్యవస్థను గొడవలు గాని రాజ్యాంగం పట్ల పిల్లలకు అవగాహన సదస్సులు ప్రతి కళాశాలలో పిల్లలకు అవగాహన సదస్సులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గురించి పిల్లలకు ప్రతిజ్ఞ చేస్తూ సంఘంలో జరిగే అవినీతి గురించి మాట్లాడుతుంటే పిల్లలకు చురుకుగా చదువులో ముందుకెళ్లాలని జన విజ్ఞాన రాష్ట్ర అధ్యక్షులు రామారావు జిల్లా అధ్యక్షుడు నర్సింలు ఎడపల్లిలో గురుకుల బాలిక రెసిడెన్షియల్ కళాశాలలో పిల్లలకు అవగాహన సదస్సులు తెలియపరిచారు కళాశాల ప్రిన్సిపల్ సుహాసిన్ రెడ్డి టీచర్స్ ఉపాధ్యాయులు బాలికలు పాల్గొన్నారు.